# శ్రీ గాడేపల్లి వెంకట శాస్త్రి (1913-1957)

## శతజయంతి పురస్కార వ్యంగ్య-హాస్య కథల పోటీ

**బహుమతుల మొత్తం : రు. 18,000/- :: ఒక్కొక్క కథకు రు. 1,500/- చొప్పున 12 బహుమతులు!**

'మా తాతముత్తాలనాడు అందరం కలిసికట్టుగా ఉండేవాళ్లం. ఇంటిల్లపాదికీ ప్రతిపూటా గాడి పొయ్యి మీద పాతిక మానికల బియ్యం కుతకుతా ఉడకాల్సిందే... ' అవటాని మా తాతముత్తాతలు చెప్పేవారనీ, మా నాన్న చెప్తుండేవాడనీ ఈనాటికీ ఏదో ఒక కుటుంబంలో వినపడడం కద్దు! ఆనాటి ఉమ్మడి కుటుంబాల మనుగడకు ఇదో చక్కటి ఉదాహరణ! ఈ నాటికీ ఉత్తర భారత దేశంలో చాలా పెద్ద కుటుంబాలు అలాగే హాయిగా మనుగడ సాగిస్తున్నాయి. పాతిక నుంచి వంద పైబడిన సభ్యులున్న కుటుంబాలున్నాయనీ మనకు తెలుసు. కానీ తెలుగువారిలో పెద్ద కుటుంబాల మనుగడ కొన్ని దశాబ్దాలుగా విఛ్ఛిన్నమౌతూ వస్తున్నదన్నదీ, ఈనాడు అది వామనావతారం ఎత్తిందన్నదీ సర్వవిదితం. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగౌతూ న్యూక్లియస్ కుటుంబాలుగా రూపాంతరం చెందాయి - చెందుతున్నాయి. అందుకే ఈ పోటీకి...

## కథాంశం : మారుతున్న కుటుంబ సంబంధాలు

### కథకులకు సూచనలు

- **కథలు ఇచ్చిన కథాంశ పరిధి దాటకూడదు.** నీతులను గానీ, సందేశాలను గానీ, క్లిష్టమైన విషయాలను గానీ చెప్పాలనుకున్నా అవి వ్యంగ్య-హాస్య భరిత చట్రంలో సజావుగా ఇమిడిపోవాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని/పరిశీలనలో లేని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10-12 పేజీలు ఉంటే ఉభయతారకం!
- అను, ఐలీప్, లేఖిని, బరహ, యునికోడ్, విజన్ - చిత్ర, మేఘన, శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చును. ఇ-మెయిల్ ద్వారా కథల సాఫ్ట్ కాపీలు పంపినా హార్డ్ కాపీలు తప్పనిసరిగా పంపాలి.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతచేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా, పోస్టల్ మిస్సింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది.
- బహుమతులు పొందని కథల్లో కొన్ని సాధారణ ప్రచురణకు స్వీకరించబడతాయి. ఆ వివరాలు 'రచన'లో ప్రచురింపబడతాయి. వాటికి ప్రత్యేకంగా పారితోషికం అంటూ ఉండదు.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టిపేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.
- ఇంతకుముందు కొన్ని సందర్భాలలో కొందరు కథకులు ఫలితాల ప్రకటన తర్వాత తమ కథలను ప్రచురింపవద్దని కోరారు. ఇది సత్సంప్రదాయం కాదు. న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని ఆమోదించ యిచ్చగించని వారు పోటీలలో పాల్గొనకుండా ఉంటే మంచిది! అలాగే ప్రచురణ గురించి ఒత్తిడి తెచ్చే వారి కథల ప్రచురణ జరగకపోయే అవకాశం ఉంది.

**ఈ 'వ్యంగ్య-హాస్య కథల పోటీ'ని స్పాన్సర్ చేస్తున్నది**
**శ్రీ గాడేపల్లి వెంకట శాస్త్రి గారి కుటుంబ సభ్యులు.**

**ముగింపు తేది : సెప్టెంబరు 1, 2013 :: ఫలితాల ప్రకటన : దసరా (అక్టోబరు, 2013) సంచికలో**

**రచనలు పంపవలసిన చిరునామా :**

'రచన' ఇంటింటి పత్రిక ; 1-9-286/2/P ; విద్యానగర్ ; హైదరాబాద్ - 500 044

సంపుటి : 13
సంచిక : 4
జూలై : 2013

248

పేజీలు : 100
వెల : ` 25/-

# రచన
ఇంటింటిపత్రిక

ముఖచిత్రం :: తానొకటి తలిస్తే : కథా-చిత్రం :: చిత్రకారుడు : బాపు (2013)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :: త్రి 'డి' ఎఫెక్ట్ - చిలకమర్తి దుర్గా ప్రసాదరావు 90

## కథలు

మార్పు - టియస్వీ కుమార్ 26
కథాపీఠం కథ : ప్రగతి - ఎ.జి.కృష్ణమూర్తి 34
ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
శివుడ్ని చూడు - అదే నూరు వరహాలు - వల్లభజోస్యుల నళినీకాంత్ 44
కథాపీఠం కథ : శాంతి మంత్రం - ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 51
ఒక నిజం - ఒక నమ్మకం - ఎమ్.సుగుణారావు 58
పడమట సంధ్యారాగం - సరిపల్లి మంజుల 63
ప్రేమకు ఎల్లలు లేవు - ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి 68
అద్దె తల్లి - దానం ఉమాదేవి 72
అనగనగా ఒక మంచి కథ :
తానొకటి తలిస్తే... - 'ఛాయ' (ఎ.జి. కృష్ణమూర్తి) 88

## సీరియల్ రచనలు

బీనాదేవీయం - బీనాదేవి 11
సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 77
ఆకాశవాణిలో నా అనుభవాలు - డి. వెంకట్రామయ్య 92
అమెరి'కాకమ్మ'కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 248 నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 25
సాహితీ వైద్యం - వసుంధర 28

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు

వచ్చే సంచికలో కథకులు
వసుంధర : ఆర్. దమయంతి తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**ఈ** సంచికలో ప్రచురించిన - *'ప్రగతి'* కథలో ఆమృత ఆశావహ దృక్పథం ద్యోతకమౌతుంది. ఇందుకు విరుద్ధంగా *'తానొకటి తలిస్తే'* కథలో ఆయాచితంగా రాబోతున్న ఆస్తిని వెంటనే అందుకోవడం కోసం రామారావులో కరుడుగట్టిన స్వార్థపూరిత దౌష్ట్యం ప్రస్ఫుటమౌతుంది.

ఓ ఇంటి పెద్ద కొడుకుని పెళ్లిచేసుకుని కాపురాని కొచ్చినావిడ గట్టిగా ఏడాది గడవక ముందే పచ్చని కుటుంబంలో విషజ్వాలలను ప్రజ్వరిల్ల జేసింది.

'చిచ్చు'ను ఇంటి పేరులో యిముద్చుకున్న ఆవిడ -

*అన్నదమ్ముల మధ్య చిచ్చు రగిల్చింది*
*అన్నా చెల్లెళ్ల మధ్య చిచ్చు రగిల్చింది*
*అక్కా తమ్ముళ్ల మధ్య చిచ్చు రగిల్చింది*
*చివరాఖరికి తండ్రీ కొడుకుల మధ్య కూడా ఆరని చిచ్చు రగిల్చింది*

తాటకి లాంటి తల్లి ఏళ్ల తరబడి ఆ ఇంట్లో తిష్టవేయగా ఆ చుప్పనాతి శూర్పణఖ సజావుగా సాగిపోతున్న కుటుంబ సభ్యుల సంబంధాలను కూకటివేళ్లతో పెకలించి పారవేసింది. ఖాండవ వనాన్ని దహించిన అగ్నికీలలకు ఆజ్యం పోసినట్లు విషజ్వాలలను కుటుంబ సభ్యుల మధ్య రగిల్చింది. దొమ్మీకి కూడా వెనుకాడ లేదు. తెలుగు టివి సీరియల్స్‌లో లాగా ఒక కుటుంబం రెండు కుటుంబాలవడాని కారణభూతురాలయింది. కట్టుకున్నవాడిని తన 'కట్టు'లో బిగించి, *'చివరకు మిగిలేదేమిటి...???'* అన్న ఇంగితజ్ఞానం కూడా లేని అఖండ జడురాలు.

పైన ఉదహరించిన మొదటి కథలోని పాజిటివ్ ఎప్రోచ్ మృగ్యం కాగా రెండవ కథలోని స్వార్థగుణం వెర్రితలలేసిన స్థితి!

ఈనాటి మన వ్యవస్థలో మారుతున్న కుటుంబ సంబంధాలకు ప్రతీక!

'మనం - మనది' అనుకున్నప్పుడు కుటుంబం దృఢంగా సమాజంలో గౌరవమర్యాదలు పొందుతూ కళకళ లాడుతూంటుంది.

'నేను - నాది' అనుకున్నప్పుడు కుటుంబం విచ్ఛిన్నమై న్యూక్లియస్ కుటుంబాలుగా రూపాంతరం చెంది మిగతా కుటుంబ సభ్యుల చేత ఎలా వెలివేయబడుతున్నాయో అందరికీ ఎరుకే! దీని ఫలితాలు రాబోయే తరాల మీద ఎలాంటి ప్రభావం చూపుతాయో భవిష్యత్ కాలమే నిర్ణయిస్తుంది.

ఈసారి కథల పోటీకి కథావస్తువు *"మారుతున్న కుటుంబ సంబంధాలు"* కావడం యాదృచ్ఛికం!

శాయి

**248**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



బీనాదేవిగారు వ్రాస్తున్నది స్వీయచరిత్ర, ఆత్మకథ లేదా కథ లేదా సీరియల్ – వీటిల్లో ఏది? ఇవేవీకాక దంపతుల మధ్య రోజూగాని, అప్పుడప్పుడుగాని సాగే సరస సంభాషణలను గుర్తున్నంతవరకూ చెప్పడమా? ప్రయోజనం మాట అటుంచి పాఠకులను యిలాంటివి (లబ్ధప్రతిష్ఠులు రాసినా) అలరిస్తాయని మీరు అనుకున్నారా? ఇంక రంగనాయకమ్మగారి 'ప్రత్యేక రచన' గురించి మీ పాఠకులలో చాలామంది ఏదో కారణాల వల్ల, ఎవరి యిళ్లలోనో కొద్ది రోజులు, కొన్ని నెలలు లేదా సంవత్సరాలు వుండి వుండొచ్చు. వారంతా అవి వ్రాసి పంపితే ప్రచురిస్తారా? లేక మీ దృష్టిలో లబ్ధప్రతిష్ఠులయిన వారు వ్రాసినవి మాత్రమేనా?

– కొమ్మూరి సాంబశివరావు (ముక్కామల)

*('బీనాదేవీయం' మీద అసంతృప్తి వెలిబుచ్చిన మొదటి పాఠకుడు మీరే! రచయిత్రికీ, మాకూ ఇంతవరకూ ఆ రచన మీద కొన్ని వందల అభినందనలు అందేయి – అందుతున్నాయి. ఏ సృజన అయినా నూరు శాతం లోపపరహితం అనుకుంటే ఇక ఆ వ్యక్తిలో సృజనాత్మక శక్తి అడుగంటిపోయినట్లేనన్నది సర్వవిదితం! ఆ రకంగా మీరు బీనాదేవిగారిలో మరిన్ని సృజనాత్మక రచనలు చేయగలిగే శక్తిసామర్థ్యాలు మిగిలే ఉన్నాయని చెప్పకనే చెప్పినందుకు ఎంతగానో సంతోషిస్తున్నాము. – సం॥)*

రంగనాయకమ్మగారి రచన (ఏప్రిల్ 2013) చదివాక నాకూ ఆశ పుట్టింది. నేను కూడా కారణాంతరాలవల్ల ఎవరి యింట్లోనో కొన్ని సంవత్సరాలు లేదా నెలలు ఉన్నాను. వ్రాసి పంపనా?

*– డి.ఎస్. శంకర్ (వక్కలంక)*

*(మన్నించాలి – ప్రచురించడం సాధ్యం కాదు. – సం॥)*

'రచన'లో బీనాదేవిగారి రచన 'బీనాదేవీయం' చాలా బావుంది. నా ఆలోచనలూ, నా భావాలూ, శైలీ అన్నీ అద్దంలో కనిపిస్తున్నాయి అనిపిస్తోంది. ఎప్పుడో ఆమెగారి 'హాంగ్ మీ క్విక్' చదివాను. మళ్ళీ ఇప్పుడు 'బీనాదేవీయం' చక్కగా ఉంది. ఆమె కట్టుబొట్టు తీరు శైలి ఎంతో సహజంగా ఉన్నాయి (బీనాదేవిగారి). బీనాదేవిగారికి అభినందనలు!

పెద్దమ్మాయి పార్వతి ముద్దుగా బావుంది. మా మనుమరాలు కృష్ణప్రియ కూడా అలాగే ఉండేది. ఇప్పుడు 10వ తరగతి పరీక్షలు వ్రాసింది. కార్టూన్లూ అవీ ఏవిటో! కొత్తగా వింతగా ఉన్నాయి.

ఇక 'మిథునం' గురించి అయితే చలన చిత్రం కన్నా కథే ఎక్కువ బాగుంది.

'రచన' పుస్తకం నెలనెలా చదువుతాను అంటే మనసుకి ఎంతో ఆనందం. ఇంక ఇలాంటి రచనలు చదివితే సంతోషం రెట్టింపు అవుతోంది.

చక్కని తెలుగుకి చిక్కనైన మాసపత్రిక. తెలుగు భాష విలువల్ని నిలబెడుతూ ఎన్నో ఏళ్ళ నుంచి సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

*– అల్లంరాజు లక్ష్మి (ముంబయ్)*

'కౌముది–రచన' కథల పోటీలో నా కథ 'అవసర బంధాల'కు బహుమతిని ప్రకటించి అందచేసినందులకు కృతజ్ఞతలు. అయితే ఆ పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన 'హింసాయ మా హింసా గమయ' కథ మీద నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను. పరిశీలించగలరు.

ఈ 'ఉత్తర రచన' సమయానికి చిత్తూరు జిల్లాలో అత్యాచారానికీ, హత్యకూ గురైన ఓ ఎమ్.బి.ఏ. విద్యార్థిని మృత దేహాన్ని పోలీస్ స్టేషన్ దగ్గరనే ఉంచి నిందితుడిని తమకు అప్పగిస్తేగాని మృతదేహాన్ని తీసుకువెళ్ళేది లేదని ధర్నా చేస్తున్నారు మృతురాలి బంధుమిత్రులు. నిందితుడిని తక్షణకు ఉరి తియ్యాలని అప్పుడే వేరెవరూ అలాంటి దురాగతాలు చెయ్యడానికి వెనుకాడతారని, విచారణకు సంవత్సరాల కాలం తీసుకొని ఎప్పుడో శిక్షిస్తే తమకు అవసరం లేదని, వెంటనే నిందితుడిని తమ వశం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు.

'వి–రాగి'గారి ఆలోచనా నేపథ్యంలో చెప్పాలంటే వాళ్ళు ఆ నిందితుడిని అక్కున చేర్చుకొని, 'ఎందుకు నాయనా ఇలాంటి పని చేసావు. ఇప్పుడు చూడు ఈ పోలీసులు, ఈ యంత్రాంగం ఒక పట్టాన కేసుని తేల్చరు. కొన్ని సంవత్సరాల పాటు నీవు కటకటాల వెనుక మగ్గాల్సి ఉంటుంది. శిక్ష పడ్డాక అది కూడా అనుభవించాల్సి ఉంటుంది. ఎందుకు నాయనా! ఇంత అవస్థ. నీ కామవాఛ ఇంకా తీరకపోతే చెప్పు, మేం వంతుల వారిగా నీ వాంఛని తీరుస్తాం. ఇలా అత్యాచారం చేసి పోలీసులకు దొరికిపోతే ఎలా చెప్పు!' అంటూ ఆ విధంగా అలాంటి కాముకులలో మార్పుకు తీసుకొచ్చే ప్రయత్నం చెయ్యాలి కానీ, 'మాకు అప్ప చెప్పండి. పబ్లిక్‌గా అడ్డంగా నరికేస్తాం' అంటారా? అన్నన్న! ఎంత తప్పు!

ఏదో చిన్న ఆలోచనగా రాగానే ఎంతో 'Forward'గా లేదా 'Radical'గా ఉందనుకొని ఆ గీతాకారుడిలోనే లోపాన్ని చూడటం అనుచితం. దుష్టశిక్షణ జరగాల్సిందే! విరాగిగారు ఉదహరించిన పులి–కోతి పిల్ల ఓ యాదృచ్ఛిక సంఘటన. A Stray incident. ఆ తరువాత ఆ పులి శాఖాహారిగా మారిందేమో కనుగొన్నారా? పులి చీల్చుకొనే తింటుంది. తినాలి! అది దాని నైజం. క్రూర మృగాల వేటలో 'అహింస'కు తావులేదు.

ఇంక ఆ బుడుగాడు తను అంతకుముందు ఆడుకున్న కోడి కూరను తినకపోవడం బాగానే ఉంది – కాని అది తాత్కాలికం. కొంచెం వయసు పెరిగితే అలాంటి సెంటిమెంట్లు మాయమైపో తాయి. మాంసాహారులకది మామూలే!

ఇప్పుడు జరుగుతున్న నేరాలు – ఘోరాలు అన్నీ అనాలోచితం గానో లేక తెలియకనో చేసినవి కావు. 'దొరికినపుడు చూసుకో వచ్చులే' అనే తేలిక భావంతో చేసినవే! వ్యవస్థ మీద చులకన ధోరణి. ఏ దేశానికైయినా 'దుష్టశిక్షణ – శిష్టరక్షణ' మౌలిక సూత్రం కావాలి. 'శ్రీకృష్ణుడు అర్జునిడిని ప్రేరేపించకుండా కౌరవు లకు అర్జునుడిని చూపించి వారికి కారుణ్యగీతను బోధించి ఉంటే ఆ శ్రీకృష్ణుడు 'ఇంకా' ప్రశంసాపాత్రుడయ్యి ఉండేవాడు' అన్నారు విరాగిగారు. కన్నయ్యా! మా చేత నుంచి ఓ మెరిట్ సర్టిఫికేట్ పోగొట్టుకున్నావు కదయ్యా! అసలు కురుక్షేత్రం దాకా తీసుకురాకుండా పాండవులు అంటే నూట అయిదుగురు ఉండే వారు అని అందరిని మంచివాళ్ళుగా సృష్టించే ఉంటే పోయుండే దిగా! ఏంటో పాపం! పూర్ కృష్ణా! మాతో ఇలాంటి మాటలు పడాల్సివస్తోంది.

అయినా విరాగిగారికి ఆ ఆలోచన రావడానికి, నేను ఈ ఉత్తరం వ్రాయడానికి కారణం ఎవ్వరు?

అంతా మిథ్య! మన చేతిలో ఏముంది? ఇష్టం వచ్చినట్లు వ్రాయడానికి పెన్నుంది. అంతే!

'రచన' వారు కేవలం నిమిత్త మాత్రులు! పాఠకులు అమాయక దేవుళ్ళు!

*– పొన్నాడ సత్యప్రకాశరావు (విజయవాడ)*

మే 2013 'రచన'లో 'హింసాయా మా హింసాం గమయ' అనే కథ ప్రచురించారు. ఈ కథకు ప్రత్యేక బహుమతి ఇచ్చారు. ఈ కథా రచయిత వ్రాసిన 'కథ వెనక కథ' ప్రకారం ఈయనకు సంస్కృతం ఏమాత్రం తెలియదు. అయినా భగవద్గీత గురించి ఈయనకు కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలూ, ఆక్షేపణలూ ఉన్నా యట. 'బుడుగాడు– కోడి'లతో భగవద్గీతను ముడిపెట్టి వ్రాసిన కథట.

శ్రీకృష్ణుడు భగవద్గీత బోధించటం న్యాయం కాదుట. అర్జునుడి విషాదయోగాన్ని ప్రోత్సహించి, దుర్యోధనాదులలో కారుణ్య నిష్ఠాగరిష్ఠుల్ని చేసే గీతను బోధిస్తే బాగుండేదిట. ఒకవేళ అలాగే జరిగి ఉంటే ఏమయ్యేది? దుర్యోధనుడు ఇదే బాగుందని జీవి తాన్ని గడిపేవారు. చిన్నప్పట్నించి దుర్యోధనుడు అవమానించిన దుష్ప్రేష్ఠను మరిచిపోవాలి. అయినా శ్రీకృష్ణుడు గతంలో ఇలాగ శాంతి బోధ చేయలేదా? సభాపర్వంలో శ్రీకృష్ణరాయబారం బహుశః రచయితకు మనస్సుకు పట్టలేదేమో! భీష్మద్రోణ కృపా చార్యాదులు ఎన్నో హితవులు చెప్పారు. ధృతరాష్ట్రుడు కూడా చెప్పాడు. అయినా దుర్యోధనుడు సంధికి, శాంతికి ఒడంబడలేదు. అలాంటివాడు – యుద్ధభూమిలో యుద్ధానికి సిద్ధమైనప్పుడు శ్రీకృష్ణుడు చెప్పాలి – చెప్పినా దుర్యోధనుడు వినాలి. ఎంత సొగసైన ఆలోచన! రచయిత మహాభారతం, భగవద్గీత తెలుగులో చదివి ఉండవచ్చు – ఈ పురాణాల్ని విమర్శించేవారు లేకపో లేదు. ఈ రచయితకి ఆక్షేపణలు ఉండవచ్చుగాక. అవి ఆయన కథగా మార్చి చక్కని శైలిలో వ్రాశారుగాక. ఇలాగ పాఠకులతో ఎక్కువమంది మదిలో నాటుకుపోయిన గౌరవ భక్తి భావాల్ని అగౌరవపరచినట్లేనని నాకు అనిపిస్తున్నది. ఇలాంటి వివాదస్పద అభిప్రాయాల్ని – ముఖ్యంగా భగవద్గీతపై ఆక్షేపణల్ని పేరున్న 'రచన' సంపాదకులుగా మీరు ఎలా ప్రచురించారు? అంటే మీరు కూడ భగవద్గీత, భారతంలపై ఈ విధంగా ఆక్షేపణకు సపోర్టు చేస్తున్నట్లా?

ఈ కథకూ – దీని పేరుకు ఏ విధంగా పొసాగిందో వివ రించగోర్తాను. కథలోని మూడు సంఘటనలు కూడా హింస నుంచి హింసకు వచ్చినవి కాదు. హింస నుంచి 'జాలికి వచ్చినట్లు (మొదటి రెండు) అర్జునుడి విషయంలో విషాదం నుంచి 'జ్ఞానా' నికి వచ్చినట్లు భావించాలి.

దీనిపై పూర్తి వివరణ మీరు ఇవ్వగలరని ఒక సీనియర్ పాఠకునిగా నేను కోరుతున్నాను.

*– మల్లంపల్లి వీరభద్రరావు (రాజమండ్రి)*

*(ఏదైనా కథల పోటీ నిర్వహించినప్పుడు న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని గౌరవించడం 'రచన' కున్న నిబద్ధత! తన కథ రాయడానికి 'స్ఫూర్తి' ఎలా పొందిందీ, కథకు సరైన పేరు పెట్టడానికి ఎలా తల్లడిల్లిందీ పాఠకులకు – ముఖ్యంగా వర్ధమాన రచయితలకు – ఎరుక పరచడానికే 'కథ వెనుక కథ' – అర పేజీకి పైగా చోటు కేటాయించి మరీ – ప్రచురిండం జరిగింది. సంస్కృతం రాకపోతే తెలుగు కథకు తెలుగు పేరే పెట్టవచ్చును గదా! చివరగా ఈ కథ ప్రచురణ గురించి ఒక్క మాట – పోటీకి కాకుండా సాధారణ పరిశీలనకు అంది ఉంటే ఈ కథ ప్రచు రణకు అంగీకరింపబడి ఉండేది కాదు. ఇంతకన్న వివరణ అనవసరమనుకుంటున్నాము. ఈ చర్చకు స్వస్తి! – సం॥)*

ప్రతినెలా 'రచన' చదువుతున్నాను. మీరందిస్తున్న 'అమెరి కాకమ్మ కథలు', 'ఆకాశవాణిలో నా అనుభవాలు' – ప్రస్తుతం మూడు నాలుగు నెలలుగా మీరందిస్తున్న 'బీనాదేవీయం' వేటికవే సాటి! ఈ నెల 'బీనాదేవీయం' ద్వారా ఒకనాటి ముచ్చట్లకీ ఈనాటి విశేషాలకీ పొంతన కుదరక మధ్యస్థంగా వున్నవాళ్ళ పరిస్థితి చక్కగా వర్ణించారు. 'ఇప్పుడు తద్దినానికే కాటరింగే' లాంటి మాటల ద్వారా మనం ఏ 'వల'యంలో చిక్కుకుని కొట్టుకుపోతున్నామో తెలియజేశారు.

సాహితీవైద్యం ద్వారా చక్కటి విశేషాలు అందజేస్తున్నారు.

పజిలింగ్ పజిల్ ద్వారా కొన్ని తెలియని పదాలు తెలుసుకో గలుగుతున్నాము.

*– పి. విజయలక్ష్మి (కాకినాడ)* ✪

## కథాపీఠం

# ప్రగతి

> మన స్థితికి పరిస్థితి కాదు, మనఃస్థితి కారణం.
> – వసుంధర

ప్రెజెంటేషన్ బాగానే అయిందనిపించింది. ఇంటర్నేషనల్ కంపెనీ. కంపెనీకి చెందిన సీనియర్ మేనేజ్‌మెంట్ టీమ్ తరలి వచ్చింది మా ప్రెజెంటేషన్‌ను చూడటానికి.

ఇంటర్నేషనల్ బిజినెస్ సొల్యూషన్స్ – ఐ.బి.ఎస్. – అమెరికన్ కంపెనీ. ఇండియా ఆపరేషన్స్ ఢిల్లీ నుంచి పర్యవేక్షిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రపంచాన్ని తన ప్రొడక్ట్సు ద్వారా అత్యంత ప్రభావితం చేసిన ఐ.బి.ఎస్. గత రెండేళ్ళుగా రకరకాల సమస్యలను ఎదుర్కొంటోంది. సంస్థను స్థాపించి, నేతృత్వం వహించి పేరు ప్రఖ్యాతులను, వేల కోట్ల విలువను సృష్టించటంలో ముఖ్యభూమికను నిర్వహించిన ఫౌండర్ చైర్మన్ బోర్డుతో విభేదాలొచ్చి వైదొలిగాడు.

నాయకత్వ మార్పు, అది తెచ్చే బాధ, దానికితోడు వేగంగా మారుతున్న వ్యాపార ధోరణులు ఐ.బి.ఎస్.ను అనిశ్చిత పరిస్థితుల లోనికి నెట్టింది. వేగంగా పావులు కదిపి, సంస్థకు పుష్టిని చేకూర్చక పోతే మరింత గడ్డు కాలం ఎదురవచ్చనే భయంతో మా సహాయం అడిగారు.

మాది బ్రాండ్ కన్సల్టింగ్ కంపెనీ. సంస్థలు గడ్డు కాలంలోకి దొర్లిపోయినప్పుడు వాటిని ఎలా తిరిగి పురోగతి పథంలోకి తేవాలో వ్యూహరచన చేయటం మా సంస్థ వృత్తి, నైపుణ్యత. దీని కోసం రకరకాల రిసెర్చి స్టడీస్ చేస్తాం. ఫలితాలను అధ్యయనం చేసి, మారుతున్న మార్కెట్ ధోరణులకు అన్వయించి, సూచనలు సలహాలు ఇస్తాం మా క్లయింట్స్‌కి.

ఈ రంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతులన్నాయి – మా సంస్థకు, దానికి నేతృత్వం వహిస్తున్న నాకు.

ప్రతి ప్రెజెంటేషన్‌కు దాదాపు మూడు నాలుగు వారాల పాటు సీనియర్లందరం కృషి చేస్తాం రేయింబవళ్ళు. ప్రెజెంటేషన్ క్లయింట్స్‌కి నచ్చిందో లేదో తెల్సుకునే విధానం మాకున్న అనుభవం నేర్పింది. మేము ప్రెజెంటేషన్ చేస్తున్నప్పుడు ఎదుటి సంస్థవారు మేము వెల్లడించే వ్యూహాలను, వాటికి సంబంధించిన వివరాలను తమ తమ నోట్‌బుక్స్‌లో రాసుకుంటుంటే, అటువంటి ప్రెజెంటేషన్లు మాకు కొత్త వ్యాపారాల్ని తెచ్చి పెట్టాయి. అలా కాకుండా వారు నిరుత్సాహంగా ఉంటే, మా వ్యూహరచన వీగి పోయినట్లే! ఆ బిజినెస్ రానట్లే!

నేటి ప్రెజెంటేషన్ బాగా జరిగింది. ఎదుటి సంస్థ టీములోని అందరు సభ్యులు నోట్స్ రాసుకుంటూనే ఉన్నారు. నా ప్రెజెంటేషన్ అయ్యాక, నాలుగైదు ప్రశ్నలడిగారు. అన్నీ తెలివైన ప్రశ్నలే! ఆ ప్రశ్నలడిగిన వారిలో ఓ వనిత ఎంతో స్మార్టుగా గోచరించింది నాకు.

లేట్ ఫార్టీస్‌లోనో, అర్లీ ఫిఫ్టీస్‌లోనో ఉంటుందేమో... చక్కని కాటన్ చీరలో ఎంతో హుందాగా ఉంది. భుజాల దాకా కత్తిరించిన వత్తయిన జుట్టు. లేటెస్ట్ కళ్ళద్దాలు.

చదువు, సంస్కారం, హుందాతనం – అన్నీ సమపాళ్ళలో రంగరించి ప్రాణప్రతిష్ట చేసినట్లుగా ఉందామె.

ప్రెజెంటేషన్ అయ్యాక, అన్‌వైండ్ కావటానికి ఒక్కడినే ఏదో ఒక మూలకు చేరి నా కిష్టమయిన గ్రీన్ టీ తీసుకోవటం అలవాటయింది. నేడు కూడా కాన్ఫరెన్స్ రూములో ఒక కార్నర్‌లోకి చేరి గ్రీన్ టీని ఆస్వాదిస్తున్నాను.

"హలో సర్" అంటూ అందాక నా ఊహల్లో పయనించిన ఆవిడ నా ఎదురుగా నిల్చోని ఉంది.

నేను చిరునవ్వు నవ్వి, ఒక కుర్చీని నా ఎదుటకి లాగి, ఆమెను కూర్చోమన్నాను.

కూర్చుంది.

కొన్ని క్షణాల మౌనం తర్వాత, "నేను మీకు గుర్తున్నానా?" అంది.

ఆమె స్వరం కూడా ఎంతో హుందాగా ఉంది.

గుర్తుంటే ఎప్పుడో జ్ఞప్తికి రావాల్సింది! ఎందుకంటే రెండు మూడు గంటలుగా మేము ఆ కాన్ఫరెన్స్ రూమ్‌లో ఉన్నాం ప్రెజెంటేషన్ కోసమని. ఆమెను గతంలో చూచిన అనుమానం కూడా రాలేదు. అదే అన్నాను.

"అహమ్మదాబాద్... మీ సంస్థలో పని చేసిన రిసెర్చి ఎనలిస్ట్ – డాక్టర్ అమర్..." అంటూ ఆగిపోయింది ఆమె.

"డాక్టర్ అమర్..." – ఠక్కున గుర్తుకొచ్చాడు.

"యస్... డాక్టర్ అమర్...." అంటూ ప్రశ్నార్థకంగా చూచాను ఆమె కళ్ళల్లోకి.

"నేను అమర్ వైఫ్‌ని..." – కొంచెం ఆగి మళ్ళీ అందామె – "ఒకసారి అమర్, నేను మీ ఇంటికొచ్చాం దీపావళీ గెట్ టుగెదర్‌కి. చాలా ఏళ్ళయింది, మరిచిపోయుంటారు..."

డాక్టర్ అమర్‌ని ఎలా మరచిపోగలను? అది మరిచిపోయే వ్యక్తిత్వమా! ఐ.ఐ.ఎమ్., అహమ్మదాబాద్ నుంచి పిహెచ్.డి. చేశాడు. నిగర్వి. ఏ టీములోనైనా తేలికగా ఇమిడిపోయి అందరికీ తలలో నాలుకలా మారిపోగలడు.

రేయింబవళ్ళు కష్టబడి ఫలితాలనందించేవాడు మా సంస్థకు.

బాగా చదువుకొని, కష్టపడి పనిచేసేవారంటే నాకెంతో గౌరవం, అభిమానం.

డాక్టర్ అమర్ నా అంతరంగికుల్లో ఒకడు.

ఢిల్లీలో కొత్త ఆఫీసు తెరిచాం. అక్కడకు అమర్‌ని ట్రాన్స్‌ఫర్ చేశాం. ఇది జరిగి రెండు మూడు నెలలైనా కాలేదు – అమర్‌ని హాస్పిటల్లో చేర్చారని నా సెక్రటరీ చెప్పింది. ఎన్నాళ్ళుగానో అమర్‌ని వేధిస్తున్న ఆస్తమా సడన్‌గా ప్రకోపించిందట. వెంటనే హాస్పిటల్లో చేర్చాల్సి వచ్చిందిట.

ఆస్తమా ఏమంత ప్రమాదకరమైన జబ్బు కాదని, ప్రాణాంత కంగా మారదని అందరిలాగే నేను నమ్మినవాణ్ణి కనుక, ఏమంత విచారించలేదు.

మర్నాడు పొద్దున ఆఫీసు కెళ్ళగానే నా సెక్రటరీ చెప్పింది – అమర్ చనిపోయాడని.

నమ్మలేకపోయాను.

చిన్నవాడు... ముప్పై నాలుగు, ముప్పై అయిదుకన్నా వయసు మించదు.

గొప్ప మేధావి. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలవాడు. ఇలా అర్థాంతరంగా, అదీ ఆస్తమా లాంటి చాలా కామన్ ప్రాబ్లమ్‌తో పోవటం నన్ను పూర్తిగా కుదిపి వేసింది.

వెంటనే ఢిల్లీకి బయల్దేరాను. ఆ రోజుల్లో నేటిలాగా గంట గంటకు విమానాల్లేవు. అహమ్మదాబాద్ నుంచి ఢిల్లీకి పొద్దు నొకటి, రాత్రొకటి ఉండేవి. నేను ఢిల్లీ చేరుకునేటప్పటికి అర్ధరాత్ర యింది. నన్ను ఆఫీసు ఎడ్మిన్ మేనేజర్ వచ్చి పికప్ చేసుకొన్నాడు. ఆ సాయంత్రమే అమర్ దహన సంస్కారాలు అయినట్లుగా, తమ్ముడు చేసినట్లుగా చెప్పాడు ఎడ్మిన్ మేనేజర్.

అంత అర్ధరాత్రి వేళ అమర్ కుటుంబాన్ని డిస్టర్బ్ చేయ వద్దనుకొని, హోటల్‌కు తీసుకెళ్ళమన్నాను. కారులో కూర్చోగానే విన్న వార్త నన్ను మరింత దుఃఖానికి గురి చేసింది. అమర్ వైఫ్‌కు మైల్డ్ హార్ట్ ఎటాక్ వచ్చి ఐసియులో ఉందట.

కష్టాలు కలసే ఎందుకొస్తాయో నా కర్థం కాదు.

మౌనంగా హోటలు చేరాను. ఆ రాత్రి నిద్ర లేదు.

మర్నాడు ఉదయం హాస్పిటల్‌కు వెళ్ళాను. దూరం నుంచే చూడగలిగాను అమర్ వైఫ్‌ని. డాక్టర్స్‌తో మాట్లాడాను. ప్రమాదం లేదు, భర్త మరణానికి షాక్ అయింది, మైల్డ్‌గా ఎటాక్ వచ్చింది, రెండు మూడు రోజుల్లో ఇంటికి పంపుతామన్నారు.

అమర్‌కు కూతురుందని తెలిసి అతని ఎపార్ట్‌మెంట్‌కి వెళ్ళాను. వయోవృద్ధులు – తల్లి తండ్రి, తమ్ముడు, అతని భార్య, ఏడెనిమిదేళ్ళ అమర్ కూతురు – అంతా దుఃఖసాగరంలో మునిగున్నారు. ఈ షాక్‌లోంచి కోలుకోవాలంటే టైమ్ పడ్తుంది. నేను కాసేపు నిశ్శబ్ధంగా కూర్చొని, బయట కొచ్చాను.

కాలం దొర్లిపోతోంది.

నా పనిలో నేను మళ్ళీ బిజి ఐపొయ్యాను.

ఒక రోజున మా ఆఫీస్ ఎకౌంటెంట్ వచ్చి అమర్ పి.ఎఫ్. సమస్యలను క్రియేట్ చేస్తుందన్నాడు. ఎమిటన్నట్లుగా చూశాను ఆయన కళ్ళల్లోకి. ఎవర్నీ నామినేట్ చేయకుండా చనిపోయాడు అమర్. పి.ఎఫ్. విత్‌డ్రా చేయటం అసంభవంగా మారింది. పైగా అమర్ కుటుంబ పరిస్థితులు ఏమంత ఆశాజనకంగా లేవు... ఈ డబ్బు అమర్ వైఫ్‌కి తొందరగా చేరటం చాలా ముఖ్యమైందిగా చెప్పాడాయన.

మనం ఎంత చదువుకున్నా, కొన్ని ప్రాథమిక బాధ్యతల్ని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**ఎ.జి.కృష్ణమూర్తి**

## చందాదారులకు మనవి!

ఇప్పటి నుంచీ కనీస చందా 24 సంచిలకు మాత్రమే స్వీకరించబడును.

పొడిగింపు చందాదారులకు కూడా ఇది వర్తిస్తుంది.

ఈ మార్పు మా–మీ సౌలభ్యం కోసం మాత్రమే నని గమనించగలరు!

– సంపాదకుడు


### చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :.................................................................................................

పత్రిక పంపవలసిన

పూర్తి చిరునామా :

..........................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

248

**1-9-286/2/P,**
**రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**
**ఫోన్ : 040 - 27071500**

Your e-mail ID : ...............................................................

### చందాదారులు కండి!
### కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: ` 510 మాత్రమే!
(` 90 ఆదా!)
36 సంచికలకు :: ` 765 మాత్రమే!
(` 135 ఆదా!)
48 సంచికలకు :: ` 1020 మాత్రమే!
(` 180 ఆదా!)
60 సంచికలకు :: ` 1275 మాత్రమే!
(` 225 ఆదా!)
100 సంచికలకు :: ` 2100 మాత్రమే!
(` 400 ఆదా!)
జీవిత చందా : ` 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.




**“ఒరే రామూ”**

..........

“ఒరేయ్ రామూడూ....”

...........

“రా...ము...డూ...”

గాఢనిద్రలో ఉన్న రామారావు ఉలిక్కిపడి లేచాడు.

ఎదురుగా ఉన్న గోడ-గడియారం పన్నెండుంబావు చూపిస్తోంది.

కళ్ళు నులుపుకుంటూ, “ఏవిటి బాబాయి” అన్నాడు.

మాటల్లో నిర్లక్ష్యమూ, విసుగూ ప్రతిధ్వనిస్తున్నాయి.

“కాసిని మంచినీళ్ళు ఇవ్వరా.... ప్రాణం పొయ్యేటట్లుంది ....” అన్నాడు మూలుగుతూ రాఘవయ్యగారు.

‘మంచినీళ్ళు....నీ బొందనీళ్ళు.....ఆ వెధవ ప్రాణం పోయినా బాగుణ్ణు’ అని లోపలే అనుకొని,“ఆ, తెస్తున్నా.....” అని లోపలికి పోయి, మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాడు.

అప్పటికి నెలరోజుల్నించి రాఘవయ్యగారు గుండెజబ్బుతో బాధపడుతున్నారు. వయస్సు తక్కువేమికాదు. డెబ్బయి దాటినయ్. అయినా, మనిషి దృఢంగా, పొట్టిగా పొన్నకాయలాగా ఉంటారు.

రామారావు రాఘవయ్యగారి అన్న కొడుకు. తల్లీతండ్రీ చిన్నప్పుడే చనిపోతే, తనకూ నా అన్నవాళ్ళు లేకపోవడంవల్ల రాఘవయ్యగారే తనింటికి తెచ్చి పెంచి, పెద్దవాణ్ణి చేశారు. ఎమ్మే దాకా చదువు చెప్పించారు. తన తదనంతరం తన యావదాస్తి రామారావుకు చెందేటట్లు వీలునామా వ్రాశారు.

తెల్లవారింది....

ఉదయం ఎనిమిదింటికల్లా డాక్టరు వచ్చాడు యథాప్రకారం.

పరీక్షా అవీ కానిచ్చి బయటకొచ్చిన తర్వాత, “ఎట్లా

ఉందంటారు బాబాయికి” అనడిగాడు రామారావు డాక్టర్ని.

“గుండెజబ్బు కదా మరి...! ఏ విషయమూ చెప్పటం కష్టం. కాని, మనిషి దేహ పటుత్వాన్నిబట్టి చూస్తే, పదేళ్ళ వరకు ఆయనకు ఏ చలనమూ లేదు... అదీ సంగతి... మరి నే వస్తా ...”

‘దేనికి అఘోరించను... పదేళ్ళదాక ఏ చలనం లేదుట. అవునులే... నన్ను విసిగించకుండా ఆ జీవుడు ఎందుకు లేస్తాడు ఆ బొందిలోంచి...’ అని లోపల్లోపలే సణుక్కున్నాడు రామారావు.

“ఒరేయ్ రామూ...”

‘ఏం భీమూ...’ అని మెల్లగా తనలో తనే అనుకొని, “ఆఁ... వస్తున్నా బాబాయి...” అంటూ లోపలికి నడిచాడు.

“రా... ఇలా వచ్చి ఈ మంగం మీద కూర్చో. నీతో ఎన్నాళ్ళబట్టో ఒక ముఖ్యమయిన విషయం చెబుదామను కుంటున్నాను... దానికి సమయం ఇప్పుడు వచ్చింది... ఆఁ ఏంలేదు... నే నింక ఎక్కువ రోజులు బ్రతకను. నా చావు ఘంటల్లో ఉంది... ఏదీ... ఆ ఫ్లాస్కులోని కాఫీ ఇలా ఇవ్వు...”

కాఫీ పోసి ఇచ్చాడు రామారావు.

త్రాగి మళ్ళీ చెప్పటం మొదలు పెట్టాడు రాఘవయ్యగారు.

“ఇప్పుడు నేను చెప్పబొయ్యేది మన కుటుంబానికి చెందిన ఒక ముఖ్యమైన విషయం. ఇది ఎవ్వరితో చెప్పకూడదు సుమా...! మన వంశంలోని వాళ్ళకు మృత్యువు అందరికి వచ్చేలాంటి సామాన్య మృత్యువు కాదు. మరణ ఘడియలముందు ‘నల్లపిల్లి’ కనబడితే కాని, ప్రాణాలు పోవు. అది ఒక ఆచారమైపోయింది. నేను ఆ నల్లపిల్లి కోసమే ఎదురు చూస్తూ ఈ ప్రాణాలని ఇలా పట్టి ఉంచాను. ఎందుకో నాకు అనుమానంగా ఉంది. ఆ నల్ల పిల్లి ఇవ్వాళో, రేపో కనబడ్తుందని... కనుక నీకు మన వంశంలోని వాళ్ళ మరణ రహస్యం చెబుతున్నాను...”

రామారావు జాగ్రత్తగా వింటున్నాడు.

మళ్ళీ రాఘవయ్యగారు చెప్పటం మొదలు పెట్టారు.

“మా నాన్న చనిపోయేముందు కూడా అలాగే జరిగింది. ఆయన ఇంకొక నిముషంలో చనిపోతారనగా, ఒక నల్లపిల్లి ‘మ్యావు’, ‘మ్యావు’ మంటూ, కిటికీలోంచి దూకి మంచం క్రిందగా పోయింది. వెంటనే మా నాన్న చనిపొయ్యాడు. మొన్న మొన్న మీ నాన్న పోయేముందు కూడా అలాగే జరిగింది...” అంటూ నిట్టూర్చాడు రాఘవయ్యగారు.

“అలా భయపడకు బాబాయి” – అంతకు మించి ఏం మాట్లాడాలో తెలియలేదు రామారావుకు.

# అనగనగా ఒక మంచి కథ...



“ఇదిగో రాముడూ! ఇది మన జీవిత రహస్యం. భద్రం సుమా...” అని ఆయాసంతో ప్రక్కకు తిరిగి పడుకున్నాడు రాఘవయ్యగారు.

రామారావు ఏదో ఆలోచించుకుంటూ బయటకు నడిచాడు.

రాత్రి ఎనిమిదయింది...

రాఘవయ్యగారు నిద్ర–మాత్రలు మింగి, పాలు త్రాగుదామని లేచి కూర్చున్నారు....

ఎదురుగా ఉన్న కిటికీలో ఒక నల్లపిల్లి నుల్చొని ‘మ్యావు’, ‘మ్యావు’ అంటూంది...!

“ఒ... రే... యి... రా... ము... డూ...” అని ఒక గావుకేక పెట్టాడు రాఘవయ్యగారు.

పక్క గదిలో ఉన్న రామారావు, “ఏం జరిగింది బాబాయి ...” అంటూ గబగబా వచ్చి ఆ దృశ్యం చూసి, అదిరిపోయినాడు.

రాఘవయ్యగారు గది దద్దరిల్లేలా పెద్దగా నవ్వుతున్నాడు.

“ఈ నా చేతిలో ఉన్నదేమిటో తెలుసా... నా యావదాస్తి నీ పేర వ్రాసిన వీలునామా...” అంటూ పరపరా ఆ వీలునామాను ముక్కలు ముక్కలుగా చించివేశారు.

రామారావుకు ముచ్చెమటలు పోసినయి. ఉక్కిరిబిక్కిరయి పోయినాడు.

“తల్లీ, తండ్రి పోయిన నిన్ను పెంచి పెద్దవాణ్ణి చేసినందుకు తగ్గ ప్రతిఫలం చూపించావు. పాముకు పాలు పోస్తే, కాటేసి చంపుతుంది...”

రామారావు తల దించుకొని, కాలి బొటనవేలుతో నేలను గీరుతున్నాడు.

“నీ సంగతి నాకు బాగా తెలుసు. నీవు ఈ ఘోరకృత్యానికి ఎందుకు ఒడిగట్టావో కూడా తెలుసు. నీవు ఎదురింటి విమలను

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 5. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 6. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావ | ు. . . | రు. 150-00 | రు. 130-00 |
| 7. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 10. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 12. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 14. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 17. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 18. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 19. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 24. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 25. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 27. | **వీరవిక్రమార్కుము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 28. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 29. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 30. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 34. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 36. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 39. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 40. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 41. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 45. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 46. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 040 - 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.